

# నిజాం పాలనలో లంబాడాలు

భంగ్యా భుక్యా

# నిజాం పాలనలో లంబాడాలు

భంగ్యా భుక్యా

తెలుగు అనువాదం :

ఆకెళ్ళ శివప్రసాద్

హైదరాబాద్ బుక్ ట్రస్టు

| | | |
|---|---|---|
| ధర | : | రూ. 80/– |
| మొదటి ముద్రణ | : | 2012 |
| ఆంగ్లమూలం | : | Subjugated Nomads; The Lambadas under the Rule of the Nizams, Orient Blackswan, Hyderabad, 2010 |
| అట్ట మీద బొమ్మ | : | సంచార లంబాడాలు, 19వ శతాబ్ది లితోగ్రాఫ్ |
| కవర్ డిజైన్ | : | రమణ జీవి |
| ప్రతులకు, వివరాలకు | : | హైదరాబాద్ బుక్ ట్రస్ట్,<br>ప్లాట్ నెం. 85, బాలాజీ నగర్,<br>గుడిమల్కాపూర్, హైదరాబాద్ – 500 006.<br>ఫోన్ : 23521849<br>www.hyderabadbooktrust.blogspot.com |

---

| | | |
|---|---|---|
| ముద్రణ | : | అనుపమ ప్రింటర్స్, గ్రీన్ వ్యూ, 126 శాంతినగర్,<br>హైదరాబాద్ – 28 ఫోన్ : 23391364, 23304194<br>Email: anupamaprinters@yahoo.co.in |

# తెలుగు అనువాదానికి ముందుమాట

ఈ పుస్తకం ఇంగ్లీష్‌లో వెలువడిన తరువాత దేశ, విదేశీ జర్నల్స్‌లో చాలా విశ్లేషణలే వచ్చాయి. చాలా విశ్లేషణలు ఈ పుస్తకాన్ని పొగడ్తలతో ముంచెత్తాయి. ముఖ్యంగా Economic and Political Weekly, Social Scientist మరియు The Book Review లో వచ్చిన విశ్లేషణలు ఈ పుస్తకానికి ప్రపంచస్థాయి గుర్తింపును తెచ్చిపెట్టాయి. అందుకు నేను ఎంతో సంతోషపడుతున్నాను. అంత ప్రాచుర్యం పొందటానికి నేను ఎంచుకున్న అధ్యయన అంశమే కారణమని చెప్పాలి. లంబాడాలు ఏ విధంగా వలసవాద పాలనలో వచ్చిన ఆధునిక రాజకీయ, పాలన, ఆర్థిక విధానాలను ఎదుర్కొని ఒక సామాజిక వర్గంగా రూపాంతరం చెందారో వివరించేదే ఈ పుస్తకం. ఈ పుస్తకంలో రెండు వందల సంవత్సరాల లంబాడాల చరిత్రను విశ్లేషించటమే కాకుండా ఆనాటి ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిస్థితులను కూడ వివరించటం జరిగింది. ఒక విధంగా చెప్పాలంటే ఈ దేశ చరిత్ర నిర్మాణంలో లంబాడాల పాత్రను వివరించేదే ఈ పుస్తకం.

దేశ నిర్మాణంలో చరిత్ర ఎంత కీలకపాత్ర నిర్వహిస్తుందో ఒక చరిత్రకారుడిగా నాకు తెలుసు. అనేక జాతుల/కులాల సమ్మేళనమైన భారతదేశం వంటి దేశంలో చరిత్ర ఇంకా చాలా కీలకపాత్ర నిర్వహిస్తుంది. జాతుల/కులాల అధిపత్యానికి, విముక్తికి చరిత్రే మూలం. అధిపత్య కులాలు చరిత్రను ఉపయోగించుకొనే సమాజంలో పెత్తనం చలాయిస్తున్నాయి. ఈ ఆధిపత్య కులాల చరిత్రను తిరిగి వ్రాయడం ద్వారా అణగారిని కులాలను శాశ్వతంగా విముక్తి చేయగలుగుతాము. 1990 నుంచి దేశంలో, రాష్ట్రంలోను వస్తున్న దళిత, బహుజన, ఆదివాసి చైతన్య ఉద్యమాలు ఈ దశగా ఆలోచించి తమ జాతుల చరిత్రను తిరిగి వ్రాసే ప్రయత్నం చేస్తున్నాయి.

ఈ పుస్తకాన్ని తెలుగులో తీసుకు రావడాన్ని ఈ నేపథ్యం నుంచే చూడాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో కారంచేడు, చుండూరు సంఘటనలు, మండల్ కమిషన్ అనుకూల ఉద్యమాలు, కాన్షీరాం బహుజన ఉద్యమం, స్త్రీవాద ఉద్యమం, దండోరా ఉద్యమం, దళిత, ఆదివాసి, బహుజన రచనలకు స్ఫూర్తినిచ్చాయి. ముఖ్యంగా దళిత రచయితలు ఆధిపత్య కులాల/వర్గాల చరిత్రను ధిక్కరిస్తూ నూతన పంథాలో తమ జాతుల చరిత్రను, సాహిత్యాన్ని తిరగవ్రాసే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమములో దళిత చరిత్రలు, దళిత కవిత్వాలు, దళిత స్వీయ చరిత్రలు ఎన్నో తెలుగులో వచ్చాయి. అయితే ఆదివాసి – సంచార జాతుల రచనలు ఈ నేపథ్యంలో చాలా అరుదుగానే వచ్చాయని చెప్పాలి. ఈ పుస్తకం ఆ లోటును కొంతవరకైనా పూరిస్తుందని ఆశిస్తున్నాను. పాఠకుల సౌకర్యార్థం ఇంగ్లీషు పుస్తకంలోని పాద, గ్రంథ సూచికలను ఇందులో చేర్చలేదు.

మీ

**-భంగ్యా భుక్యా**

13.10.2012

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | లంబాడాల బిడారు వర్తకంపై మార్కెట్ నియంత్రణ | 1 |
| 2. | పశువులపై నియంత్రణ – ప్రభుత్వ అజమాయిషీలో సంచారులు | 25 |
| 3. | "నేరజాతులు" : బందిపోటు దొంగతనం మరియు నిఘా సమాజ ఆవిర్భావం | 60 |
| 4. | ఆధునిక భూ సంబంధాలు : ఆర్థిక దోపిడీ మరియు తిరుగుబాటు | 93 |
| 5. | లంబాడాల సాంఘిక, రాజకీయ అస్థిత్వాల పునర్నిర్మాణం | 125 |
| 6. | ముగింపు | 141 |
| 7. | అనుబంధం | 153 |

# ఉపోద్ఘాతం

ఈ పుస్తకం బ్రిటిష్ వలస పాలన కాలంలో హైద్రాబాద్ రాష్ట్రంలోని లంబాడాల జీవన విధానంలో వచ్చిన మార్పులని వివరిస్తుంది. బిడారు వర్తకులుగా లంబాడాలు మధ్యయుగ కాలం నుండి భారతదేశంలో మనుగడలో ఉండేవారు. వలస రాజ్య ఆర్థిక విధానాలు, వాణిజ్య నియంత్రణలు, ఆధునిక రవాణా సౌకర్యాలు అనాదిగా వస్తున్న వారి వాణిజ్య వర్తకాలని దెబ్బతీసింది.

పంతొమ్మిదో శతాబ్దపు మధ్య కాలంనుండి, వారు పశువుల కాపరులుగా, వ్యవసాయదారులుగా, వ్యవసాయ కూలీలుగా జీవనోపాదిని చేసుకునే పరిస్థితుల్లోకి బలవంతంగా నెట్టబడ్డారు. విధివిధానాలు, నియంత్రణలు, చట్టాలు, వలస రాజ్య రాజకీయ పరిస్థితులు లంబాడీల పరిస్థితి పై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. రాజ్యం వారి సంచార జీవనశైలిని అణిచివేసి, రైతు కూలీలుగా స్థిరపడేలా చేసింది. రాజ్యం జారి చేసిన రెవెన్యూ, వ్యవసాయ విధానాలు క్రమంగా లంబాడాలని కూలీలుగా మార్చివేసింది. కరువుకాటకాల సమయాలలో, ఋతువులు సరిగ్గా లేనప్పుడు, దోపిడీ చేయవలసిన స్థితి ఏర్పడింది. దీనివలన వారిని రాజ్యం నేరస్తులుగా పరిగణించింది. ఎన్నో పద్ధతులలో వారిని అణిచివేసింది. మొత్తానికి హైద్రాబాద్ ప్రభుత్వం తీసుకువచ్చిన వలసవాద రాజకీయ వాదం లంబాడాలని ప్రాధాన్యం లేని వర్గంగా మార్చింది. 1820 నుండి సంస్కర్తలు ఉద్యమించి, లంబాడాల చరిత్రని, సంస్కృతిని, నేర్చుకున్న నైతిక విలువలని ఆసరా చేసుకుని మార్పు కోసం ప్రయత్నించారు. తరతరాలుగా పదిల పర్చబడిన సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలు మూలస్తంభాలుగా సరికొత్త అస్తిత్వాన్ని ఏర్పర్చుకునే ప్రయత్నంలో పడింది. కొత్త వ్యవస్థలో స్వయం సంస్కరణలతో పోరాడేశక్తిని సాధించింది.

ఈ పుస్తకంలో ముఖ్యంగా లంబాడాలు అనాదిగా కొనసాగిస్తున్న జీవనవిధానాలు, వలసరాజ్యకాలంలో దెబ్బతిని, క్రమంగా, ప్రాధాన్యత కోల్పోతున్నామనే స్పృహతో మార్పుతెచ్చుకుని, వారి అస్తిత్వాన్ని నిలుపుకుని, వలస రాజ్యఅనంతర కాలంలో ప్రజాస్వామ్య రాజకీయాలలో ప్రాధాన్యత సంతరించుకున్నారో తెలియ జేసే ప్రయత్నం చేస్తుంది.

ఈ పుస్తకంతో పద్దెనిమిదో శతాబ్దం మొదటనుండి 1948 వరకు అంటే హైద్రాబాద్ రాష్ట్రాన్ని నిజాంరాజులు పరిపాలించిన కాలంలో జరిగిన అంశాలని పరిగణలోకి తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా 1801 లో నిజాం బ్రిటిష్ ప్రభుత్వానికి మిత్రపక్షంగా, అధికారికంగా, వాణిజ్య ఒప్పందం చేసుకున్న కాలంమీద దృష్టిపెట్టబడింది. భౌగోళికంగా,

బ్రిటిషు ప్రత్యక్ష పాలనలోని బేరారు జిల్లాలను మినహాయిస్తే, నిజాం ఆధీనంలోని మొత్తం హైదరాబాద్ రాష్ట్రంగా గుర్తించబడింది. కాల, ప్రాంతాలని నిర్ధారించుకోవడం వలన లంబాడీలపై ఆ ప్రాంతంలో, ఆ కాలం పడిన ప్రభావం స్పష్టంగా అర్థమవుతుంది.

'డక్కన్ సుబ' గా మొగల్ పాలనలో పేరు గడించిన హైద్రాబాద్ రాష్ట్రం, నిజాం ఆధీనంలో స్వతంత్ర రాజ్యంగా మొగల్ రాజ్య తదనంతరం పేరు గడించింది. బ్రిటిషు పాలన వేరే ప్రాంతంలో మొదలయినా, క్రమంగా బ్రిటిషు వారి దృష్టిలో పడింది. బ్రిటిషు వారు పరోక్షంగా పాలన చేస్తూ, ప్రాంతీయ రాజులను, 'స్టార్ ఆఫ్ ఇండియా' వంటి బిరుదులతో సత్కరించేవారు. ఈ ప్రాంతాలని, వలసవాద ప్రతినిధులు నియంత్రించేవారు, వీరు రాజధానిలో వుండేవారు. ఈ పరోక్ష పాలన ద్వారానే వలసవాదులు ప్రాంతీయ రాజ్యాలను నియంత్రించే వారు. వలస వాద స్థాపనకి, జమిందార్లు, జాగీరుదారులు, భూస్వాములే ఇతోధికంగా సాయపడ్డారు. రాజులు, నవాబులు కూడా వలస శక్తులకి నమ్మకంగా వుండే వారు ఈ క్రమంలో వారి రాజ్యాలు, అధికారాలు అంతరించి పోయాయి.

సంస్థానాలు వెనకబడిన వాటిగా, తిరోగతి సంస్కృతికి ప్రతీకగా అభివృద్ధి నిరోధక మైనవిగా చిత్రించి, వలస బ్రిటిష్ రాజ్యం ఆధునికత, పెట్టుబడిదారి విధానం ప్రతీకగా చూయించబడింది. కానీ, వాస్తవం వేరుగా వుంది. రాజులు గతకాలపు వైభవాలలో వ్యక్తిగత జీవితాలను గడిపినప్పటికీ, ప్రభుత్వ నిర్వహణ బ్రిటిషువారు ఆదేశించిన ఆధునిక పద్ధతుల్లోనే కొనసాగింది. ఈ మధ్యకాలంలో జరిగిన అధ్యయనాలు ఈ రెండు ప్రాంతాల మధ్య ఏవిధంగా ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక, రాజకీయ అంశాలలో సారూప్యత వుండేదో బహిర్గతం చేశాయి.

ప్రత్యక్ష, పరోక్ష పాలనతో నిమిత్తం లేకండా వలసవాద ప్రభావం దక్షిణ ఆసియా ఖండమంతటా ఉండింది. వలసవాద చట్టాలని, నియంత్రణ విధానాలని సంస్థానాలన్నీ అనుసరించాయి. పెద్ద సంస్థానమైన హైదరాబాద్‌కి బ్రిటిషు వ్యవస్థతో సన్నిహిత సంబంధాలు వుండేవి. బ్రిటిష్ చట్టాలు చాలా ప్రాంతాలకి విస్తరించకపోయినా, బ్రిటిషు చట్టం పక్కనున్న ప్రాంతాలపై వాటి ప్రభావం పడేది.

వలస పాలన ప్రమేయంతో బిడారు వర్తకం ఎంతో నష్టపోయింది. కొత్త మార్కెట్ ఆర్థిక విధానం, కొత్త మార్కెట్ నియంత్రణలు, అభివృద్ధి చెందిన అధునాతన రవాణా వ్యవస్థ, సమాచార వ్యవస్థ అతి కీలకమైన పాత్ర పోషించాయి. వాణిజ్య శ్రేణులలో వెనకబడడం, వ్యవస్థపరమైన సహాయం లేకపోవడం, రుణ సదుపాయంలో కోతపడడం, క్రమంగా ఉన్నతస్థాయి సాంఘిక వర్గం దోపిడీ లంబాడాలకి ప్రమాదకర పరిస్థితి కల్పించాయి. పెద్ద పెద్ద కంపెనీల వారు చిన్న వర్తకులని దెబ్బతీసి, కూలీలుగా మార్చేశారు. కొన్ని పాంతాలలో ప్రత్యక్ష నియంత్రణ ముఖ్యంగా రైల్వే పరిపాలనా విషయాలలో, బ్రిటిష్ చట్టాలు అమలు జరిగేవి. వాస్తవానికి హైద్రాబాద్ రాష్ట్ర చట్టాలు వేరుగా వున్నా వుద్దేశాలు

మాత్రం ఒకే విధంగా వుండేవి. అందువల్ల రెండు ప్రాంతాలలో రాజకీయ పరిస్థితులలో పెద్దగా తేడా వుండేది కాదు. పంతొమ్మిదవ శతాబ్దం మొదలునుండే వలస ప్రభుత్వ విధానాలు వున్నా క్రమంగా ఆశతాబ్దం మధ్యకి ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. హైద్రాబాద్ రాష్ట్రానికి ఎన్నిక చేయిబడిన ప్రభుత్వోద్యోగులు రెండు సంవత్సరాల శిక్షణ తీసుకోవాలి. అయితే మొదట సంవత్సరం వలసవాద సంస్థ అయిన మద్రాసు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న నిజాం కాలేజీ, హైద్రాబాద్‌లో శిక్షణ తీసుకున్నాక, రెండవ సంవత్సరం పరిపాలన శిక్షణకై బ్రిటిష్ భారతదేశానికి పంపేవారు. అక్కడ బ్రిటిషు అధికారుల క్రింద శిక్షణ పొంది వారు నిర్వహించే ఆయా విభాగాల పరీక్షలలో పాల్గొనేవారు. ఈ విధంగా క్రమంగా పంతొమ్మిదో శతాబ్దం మధ్య కాలానికి, హైద్రాబాద్ రాష్ట్రం వలస వాద ప్రభావంతో, ఆర్ధిక, రాజకీయ పరంగా వలసవాద పద్ధతులకి అనుగుణంగా రూపాంతరం చెందింది.

ఈ పుస్తకం మొత్తం, ఉపోద్ఘాతం, ముగింపు కాకుండా ఐదు అధ్యాయాలుగా విభజింపబడింది. అయితే ముఖ్యంగా వలస వాద రాజకీయ వ్యవస్థ లంబాడాలపై చూపిన ప్రభావాలని, లంబాడాలు, వారి అస్తిత్వాన్ని వారు తెలుసుకున్న వైనాన్ని, ఈ అంశాలు ఏ విధంగా వారి చారిత్రక, మౌలిక సంస్కృతిలో ప్రతిబింబించిన విధానంపై దృష్టి పెట్టడం జరిగింది.

లంబాడీలు బిడారు వర్తకులుగా, సుదూర ప్రాంతాల్లో ఏవిధంగా వ్యాపారం చేసేవారో అనే విషయంతో ఈ పుస్తకం మొదలవుతుంది. ఏవిధంగా లంబాడీల పరిణామ క్రమం అదే వృత్తులు చేస్తున్న వివిధ సాంఘిక, మత వర్గాల నుండి రూపొందింది అనే విషయాన్ని విశ్లేషిస్తుంది. ఢిల్లీ సుల్తాన్‌ల కాలం నుండి లంబాడాలు రవాణా వర్తకులుగా ప్రసిద్ధి పొందారు. అదేవిధంగా మొగల్, నిజాం, ఈస్ట్ ఇండియా కంపెనీ సైన్యాలకి ఆహారధాన్యాలు అందజేసేవారు. లంబాడాల అస్తిత్వాన్ని అధ్యయనం చేయడానికి వాణిజ్య వర్గాల శ్రేణులని పరిగణలోకి తీసుకోవాలి. వలస పాలన ప్రమేయంతో బిడారు వర్తకం ఎంతో నష్టపోయింది. కొత్త మార్కెట్ ఆర్థిక విధానం, కొత్త మార్కెట్ నియంత్రణలు అభివృద్ధి చెందిన అధునాతన రవాణా వ్యవస్థ, సమాచార వ్యవస్థ అతి కీలకమైన పాత్ర పోషించాయి. వాణిజ్య శ్రేణులలో వెనకబడడం, వ్యవస్థపరమైన సహాయం లేకపోవడం, రుణ సదుపాయంలో కోతపడడం, క్రమంగా ఉన్నతస్థాయి సాంఘిక వర్గాల దోపిడీ లంబాడాలకి ప్రమాదకర పరిస్థితి కల్పించాయి. పెద్ద పెద్ద కంపెనీలవారు చిన్న వర్తకులని దెబ్బతీసి, కూలీలుగా మార్చేశారు. వలసపాలన స్థిర పడడం వల్ల, కొత్త మార్కెట్ వ్యవస్థ రూపుదిద్దుకొవడం వలన, లంబాడ వర్తకులని కిరాయికూలీలుగా మార్చేశాయి. ఈ విషయాన్నే మొదటి అధ్యాయంలో ప్రస్తావించడం జరిగింది.

రెండవ అధ్యాయంలో పశుపోషకులుగా, పశువుల వర్తకులుగా లంబాడాల పాత్రని వలసపాలనలో పరిశీలించడం జరిగింది. వీరి వృత్తిరీత్యా ఎంతో పచ్చిక బయిలు అవసరమయ్యేది. వలసపాలనలో, ఎక్కువభాగం పచ్చిక గల ప్రాంతాలని, అడవి ప్రదేశాలుగా పరిగణించి, రాజ్యం యొక్క అవసరాలకి వినియోగించడం జరిగింది. లంబాడాలు ఈ ప్రాంతాల నుండి దూరంగా వుంచబడ్డారు లేదా పన్నులు అధికంగా వేసేవారు. క్రమంగా ముఖ్యమైన పశుగ్రాస ఆధారాన్ని కోల్పోయారు. పంతొమ్మిదో శతాబ్దపు మధ్యకాలంనుండి ఏర్పడిన రాజకీయ పరిస్థితులు పశుపోషకులకి వ్యతిరేకంగా వుండేవి. సంచార ప్రజలని వలసపాలకులు అనుమానంగా చూసి, ఎన్నో నిబంధనలకి, పరీక్షలకి లోనుచేసేవారు. ఈ పరిస్థితివల్ల వారి సంచార జీవితాలకి స్వస్తిచెప్పి వ్యవసాయదారులుగా స్థిరపడాల్సి వచ్చింది. ఈ పరంపరలో కొత్త జీవితానికి, సంస్కృతికి, వ్యవస్థకి అనుగుణంగా మారిపోయారు.

ఈ కాలంలోనే, లంబాడీలు నేరస్తులుగా గుర్తింపబడ్డారు. క్రమంగా అనాదిగా వస్తున్న వనరులు అందకపోవడంతో, వలస పాలనలోని అటవీచట్టం వల్ల, కరువు కాటకాలవల్ల, మొదట్లో హక్కుగా చేసిన అంశాలు నేరాలుగా మారాయి. రాష్ట్రం ఆర్థిక, సాంఘిక మూలాలని పట్టించుకోకుండా నేరస్తుల కులాలుగా, తెగలుగా ముద్రించింది. కేవలం కొద్దిమంది లంబాడాలు నేరపూరిత కార్యకలాపాలలో పాల్గొనడంతో, మొత్తం లంబాడాలని నేరస్తులుగా భావించి, నిజాం పోలీసులు క్రోధాన్ని ప్రదర్శించారు. పోలీసులు ప్రాంతీయ వ్యక్తులను లంబాడాలని నియంత్రించేందుకు నియమించారు. క్రమంగా లంబాడాలని అణగదొక్కారు. మరో దారి లేక బానిసలుగా, కూలీలుగా మారిపోయారు. ఈ విషయమే మూడో అధ్యాయంలో ప్రస్తావించడం జరిగింది.

నాల్గో అధ్యాయంలో భూస్వాముల దగ్గర లంబాడాలు వ్యవసాయ కూలీలుగా మారిన వైఖరిపై దృష్టి సారించడం జరిగింది. పంతొమ్మిదో శతాబ్దం మధ్యకాలంనుండి, లంబాడాలు సంచార జీవితాలని వదిలిపెట్టి, బంజర భూమిలో స్థిరపడ్డారు. ఈ భూములు హైద్రాబాద్ రాష్ట్రంలో నిరుపయోగమైనవి. వలసపాలకుల నియంత్రణల వలన లంబాడీలు భూమిని కూడా పోగొట్టుకున్నారు. లంబాడాలని అటవీ భూములనుండి బాధలుపెట్టి బైటకి పంపారు. భూస్వాములు, జమిందార్లు గ్రామాలలోని నిరుపయోగమైన భూముల హక్కులని పొందారు. లంబాడాల స్వతంత్ర ఉనికిని దెబ్బకొట్టి, జమిందార్ల యిష్టాయిష్టాలకి దాసోహపడేటట్టు చేశారు. వరుస కరువు కాటకాలతో పరిస్థితి మరింత దారుణమై పోయింది. తప్పని పరిస్థితులలో నిజాం పాలనలో తెలంగాణా సాయుధ పోరాటంలో భాగస్వాములయ్యారు.

ఐదవ అధ్యాయంలో లంబాడాల సంస్కృతిపై ఈ పరిణామాల ప్రభావంను పరిశీలించడం జరిగింది. వీరి సంస్కృతిక, మత విశ్వాసాలు వారి ఆర్థిక అంశాలతో

ముడిపడి ఉంటాయి. వీరి సంస్కృతిపై హిందూ, సిక్కు, ముస్లిము మతాల ప్రభావం కూడా ఎక్కువే. ఇది పంతొమ్మిదో శతాబ్దంలో, సంచార జీవితం వదిలి స్థిర జీవితం ఏర్పర్చుకొన్నప్పుడు స్పష్టంగా అర్థమవుతుంది. ఆ తరువాత కాలంలో సంస్కర్తలు, సంస్కృతిని కాపాడే ప్రయత్నంతో పాటు, వలస వ్యవస్థ వలన కలిగిన పరిస్థితులని ఎదుర్కొనే ప్రయత్నంచేశారు. దీంతో ఇరవై శతాబ్దంలో వాళ్ళలో విద్యావంతులైన లంబాడీ నాయకులు ఆర్థికంగా, రాజకీయంగా, సంస్కృతిపరంగా మార్పు కోసం కృషి చేశారు. వారి ఆశయంలో లంబాడాలు హిందూ సమాజంలో కలసి ఉన్నత స్థాయికి క్షత్రియులైన రాజపుట్‌ల మాదిరిగా ఎదగాలని, సంకల్పించారు. వలస రాజ్యం చేసిన జాతుల, రాజకీయ గణాంకాల వలన కూడా లంబాడాల ఆశయ సాధనకి ప్రోత్సాహం లభించింది. ఈ విధంగా వలసపాలన అనంతరం తమ ఉనికిని చాటుకుని, సాంఘికంగా, రాజకీయంగా అస్తిత్వాన్ని నిలుపుకున్నారు.

## 1వ అధ్యాయం

# లంబాడాల బిడారు వర్తకంపై మార్కెట్ నియంత్రణ

**భా**రతదేశంలో ఆధునిక వ్యాపారం మరియు రవాణా సౌకర్యాలు రాకమునుపు లంబాడాలు అధిక సంఖ్యలో బిడారు వర్తకులుగా, వ్యాపారులుగా పేరుగడించారు. బిడారు వర్తకం ప్రాచీన కాలంనుండి వుండేది. పదకొండవ శతాబ్దంనుండి వర్తక వాణిజ్యాలు విస్తరిస్తూ, మొగలు సామ్రాజ్య కాలంలో పతాకస్థాయికి చేరుకున్నాయి. పాలకులు యీ సంచార గుంపులని సైన్యం యొక్క ఆహార పదార్థాలు రవాణా చేసే వారిగా వినియోగించు కున్నారు. ఎన్నో సంచార జాతులు ఈ వర్తకంలో వుండేవి. ముఖ్యంగా దక్షిణభారతదేశంలో లంబాడీలు ఈ విధమైన వ్యాపారాలలో వుండేవారు. వారి బిడారు వర్తకం ఎంతగానో విస్తరించి, సక్రమ పద్ధతిలో నిర్వహించబడుతూ భారీ రవాణాకి, సుదూర ప్రాంతాలకి, పదమూడో శతాబ్దం నుండి యీ ప్రముఖ వృత్తిని సాగించారు. ముఖ్యంగా కరువు సమయంలో ఆహారధాన్యాల రవాణాని బిడారు వర్తకం ద్వారా చేసేవారు. ఇక యుద్ధ సమయాలలో ఆహారధాన్యాలు, వస్తువులు సైన్యానికి రవాణా చేసేవారు. వీరు ఢిల్లీ సుల్తాన్, మొగల్, ఫ్రెంచ్, బ్రిటిషు మరియు నైజాం సైన్యాలకు స్వతంత్రమైన రవాణా వర్తకులుగా మెలిగేవారు. కొంతమంది ఇతర వ్యాపారులకు, రవాణా సౌకర్యాలు కల్పించేవారు. కొంతమంది వర్తకులుగా కూడా వుండేవారన్న విషయాన్నిబట్టి వీరు కూడ కొంత సొమ్మును కూడబెట్టేవారని తెలుస్తోంది. అయితే క్రమబద్ధీకరించిన మార్కెటు వల్ల వలసపాలకుల కొత్త ఆర్థిక సంబంధాలు వల్ల బిడారు వర్తకులు తృణీకరింపబడ్డారు. దీనికితోడు రైల్వేలు రావడంవల్ల, యంత్రాలవల్ల లంబాడాల బిడారు వర్తకం పూర్తిగా దెబ్బతింది. వలస పాలనవల్ల లంబాడాలు దారుణమైన పరిస్థితి ఎదుర్కొన్నారు. మొదట్లో తమకి తాము స్థిరపడడానికి వలస శక్తులు బిడారు వర్తకులని వుపయోగించుకొన్నారు. తమ స్థితిని పటిష్టం చేసుకున్న వెంటనే లంబాడాలను నిరాదరణకు గురిచేశారు. వారి సంచార జీవనం నూతన ఆర్థిక వ్యవస్థకు, ఆధునిక రాజ్య నిర్మాణంకు అడ్డంకిగా మారింది.

వలస ప్రభుత్వం లంబాడాల సాంప్రదాయ వర్తక విధానాలను ఎప్పుడు సానుకూల ధోరణితో పరిగణించలేదు. దీనిని వెనకబడిన విధానంగా, అశాస్త్రీయమైన విధానంగా భావించింది. సంబరాలని, జాతరలని నిరుత్సాహ పరుస్తూ వాటిలో జరిగే వర్తక వాణిజ్యాలపై కొత్త నిబంధనలను, కస్టమ్స్ పన్నులను విధించింది. పలురకాలుగా వీరి

వ్యాపారాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేసింది. ఈ విధానం వల్ల ప్రాంతీయ మార్కెట్‌లో వస్తు మార్పిడి విధానాలకి అవరోధం ఏర్పడింది. వలస ప్రభుత్వం, పట్టణాల, నగరాల్లో వున్న వ్యాపార కేంద్రాలని తొలగించి వాటిస్థానానే సరికొత్త వ్యాపార కేంద్రాలని రూపకల్పన చేసింది.

ఈ అధ్యాయంలో, ఏ విధంగా వలస విధానాలు, రైల్వేల ప్రవేశం, రహదారుల అభివృద్ధి లంబాడీల బిడారు వర్తకాన్ని హైద్రాబాద్ రాష్ట్రంలో నాశనం చేసిందో చూద్దాం. ముఖ్యంగా లంబాడీల బిడారు వర్తకం సాంఘిక చరిత్ర కోణాల్లోంచి అధ్యయనం చేయడం జరిగింది. అంతేకానీ యిది ఆర్థిక చరిత్రకి సంబంధించినది కాదు. ఈ క్రింది ప్రశ్నలు పరిగణనలోకి తీసుకోవడం జరిగింది.

ఏ విధంగా సంచార లంబాడాల జీవితాలు బిడారు వర్తకం వైపు సాగాయి? ప్రాముఖ్యంలేని వివిధ వర్గాల నుండి లంబాడ వర్గం ఎలా ఏర్పడింది? వలసవాద విధానాల ప్రాబల్యం లంబాడాల చరిత్రని ఏ విధంగా మార్చింది? ఏ విధంగా వలస విధానాలు అనాదిగా వున్న మార్కెట్ విధానాలని, సంబంధాలని దెబ్బతీసింది? వలసవ్యవస్థ సమయాకూలంగా మార్కెట్‌ని ఎలా తయారు చేసుకొన్నాయి? లంబాడాల వ్యాపార అవకాశాల్ని వ్యవస్థ ఎలా దెబ్బతీసింది? ఈ ప్రశ్నలకి సమాధానాలు యివ్వడంతో పాటు, విపత్తు సమయాలలో లంబాడాలు ఆహారధాన్యాలని ఏ విధంగా రవాణా చేశారు? గ్రామీణ హైద్రాబాద్‌లో ఆహారధాన్యాల మార్కెట్ వ్యవస్థని ఎలా రూపొందించారు? మొదలైన ప్రశ్నల ద్వారా వలస మార్కెట్ విధానాలలో లంబాడాల చరిత్ర ఏ విధంగా వుండేదో గమనించవచ్చు. వలస పాలనలో లంబాడాలు ఎదుర్కొన్న అనేక సమస్యలు సవిస్తారంగా ఈ అధ్యాయంలో చర్చించడం జరిగింది. ఒకరకంగా ఈ అధ్యాయం మిగిలిన అన్ని అధ్యాయాలని అనుసంధానం చేసేదిగా ఉంటుంది.

ముందుగా లంబాడాల చరిత్రను, వారి బిడారు వర్తకాన్ని, ఏ విధంగా మొదట్లో బిడారు వర్తకులలో సామరస్యం వుండేది, లంబాడాలు దక్షిణ భారతదేశానికి జీవనోపాధి కోసం ఎలా వచ్చారో తెలుసుకుందాం.

## బిడారు వర్తకులైన లంబాడాల సంక్షిప్త చరిత్ర.

లంబాడాల చరిత్ర బిడారు వర్తకంతో మొదలవుతుంది. ఉపఖండంలో సంచార బిడారు వర్తకులు ఎంతోమంది వున్నా, ప్రతి ఒక్కరికి వారివారి చారిత్రక, సాంస్కృతిక, సామాజిక నేపథ్యాలు వున్నాయి. చూడ్డానికి విడివిడిగా, చీలిన సమూహాలుగా కన్పించినా, అదే వ్యాపారంలో వున్న వారి కలయికగా, స్థిరపడిన భావావళి నుండి ఏర్పడినవారే. అభివృద్ధి చెందుతున్న వర్తకం కావడం వల్ల ఎంతో మంది ఆకర్షితులయ్యారు. కాల

క్రమంలో ప్రతి సమూహం వైవిధ్య సాంఘిక చరిత్రను ఏర్పర్చుకున్నాయి. సంచార వర్తకులకి వివిధ పేర్లతో, సాంఘిక మూలాలు ప్రతి ప్రాంతంలోనూ వున్నాయి. హిందుజాతి వ్యవస్థలో చిన్న స్థానాలు కల్గి ఉండటం, సంక్లిష్టమైన వారి చరిత్ర, ఆధారాలు సరిగ్గా లేక పోవడంవల్ల వారిసాంఘిక చరిత్రను అర్థం చేసుకోవడం కష్టతరమే!

కేవలం పదహారో శతాబ్దంనుండి, అప్పటి యూరోపియన్ యాత్రికుల డైరీల వల్ల, ఆ తరువాత కాలంలో వచ్చిన మానవ జాతి శాస్త్రజ్ఞులు, ఆంత్రోపాలిజిస్టుల వల్ల వారి చరిత్ర కొంత తెలుస్తూంది. ఈ సంచార సమూహాలు, యాత్రికుల, వలసవాద మానవజాతి శాస్త్రజ్ఞుల దృష్టిని ఆకర్షించటానికి కారణాలు, మొదట్లో సైన్యానికి ఆహారధాన్యాలని సరఫరా చేసినవారు, 'నేరస్తుల వర్గం' గా ముద్రింప బడడమే. నిజానికి, ఈ శాస్త్రజ్ఞుల అధ్యయనాలు ఈ సమూహాల చరిత్రని వక్రీకరించినవి. వలస ప్రభుత్వం వివిధ సంచార జాతులను అన్నిటినీ కలిపి ఒకే 'బంజార' వర్గంగా నిర్ధారించారు. వీటిలో భాగంగా లంబాడాలని చేర్చింది. ఈ వర్గీకరణకి ఏ విధమైన పద్ధతిని అవలంబించారో స్పష్టంగా తెలిదుకానీ, ప్రముఖంగా మూడు విధాలు కన్పిస్తాయి.

1. రాజస్థానీ వంశపరంపర, మార్వారీ భాషకి దగ్గరగా వుండే భాషవారిని
2. ఎవరి జీవనోపాధి పశువులతో ముడిపడి వుంటుందో వారు
3. ఎవరు ఆహారధాన్యాలు, యితరవస్తువులు రవాణా చేయడంలో నిమగ్నమై వుంటారో వారు.

19వ శతాబ్దానికి చెందిన మానవ జాతి శాస్త్రజ్ఞులలోనే 'బంజార' అనే పదం పట్ల చర్చవుంది. ఒకవర్గం బంజార అనే మాట పర్షియన్ పదం 'బిరన్‌జర్' లేదా ధాన్యం తీసుకు వెళ్ళేవారు. మరొక వర్గం సంస్కృత పదమైన 'వంజరివన్' (అడవి) చర్ (తిరిగేవారు) – అంటే అడవిలో సంచరించే వారని అర్థం. క్రమంగా యిదే 'బంజారా' కి రూపాంతరం చెందింది. హెచ్. ఎమ్. ఇలియట్ అనే పంతొమ్మిదో శతాబ్దపు ప్రసిద్ధ మానవ జాతి శాస్త్రవేత్త వుద్దేశ్యం ప్రకారం, శ్రీదండి కవి రాసిన 'దశకుమార చరిత్ర' లో ప్రమతి కథలో భాగంగా వున్న కోడిపుంజుల పోరాటాన్ని, బంజర సమూహంలో ప్రస్తావిస్తూ, సంస్కృత పదమైన వాణిజ్య లేదా బాణిజ్య–కర, అంటూ వర్తకుడు లోంచి తీసుకోబడిందిగా నిర్ధారించాడు. తన వాదనని నిరూపించడానికి మేఘస్తనిస్ 'ఇండికా' (క్రీస్తు పూర్వం 4వ శతాబ్దం) ఆధారంగా చూపెట్టారు. దానిప్రకారం ప్రత్యేక సాంఘిక తరగతికి చెందిన బంజారాలు భారతీయ మూలాలు గలవారే. ఆ తరువాత విలియమ్ క్రూక్ జరిపిన పరిశోధనలు ఇలియట్ వాదననూ సమర్థించాయి. అయితే పూర్వం బంజారాలే నేటి లంబాడాలని నిరూపించే ఖచ్చితమైన ఆధారాలు మనకి ఏవి లేవు. దీనిని ప్రమాణంగా పరిగణించి, అన్ని బిడారు వర్తకదారులకు వర్తింపచేసి, ఇలియట్ రూపొందించిన 'సప్లిమెంట్ టు ద గ్లొసరి ఆఫ్ ఇండియన్ టరమ్స్'లో చేర్చబడింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1435**

* * *